క్లుప్తంగా

విద్యార్థులకు అవగాహన

అమరచింత: పాఠశాల విద్యార్థులకు క్షేత్రపర్యటనలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ యూనియన్ బ్యాంక్‌కు తీసుకెళ్లి బ్యాంకులో జరుగుతున్న లావాదేవీల గురించి అవగాహన కల్పించడం జరిగిందని జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

మదనాపురం: అక్రమంగా 35 క్వింటాళ్ల నిల్వఉంచిన రేషన్ బియ్యాన్ని మండల పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన ఎరుకలి వెంకటేష్ రేషన్‌బియ్యంను బొలెరో వాహనంలో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఇంటిముందు బొలేరో వాహనాన్ని ఆపి అందులో బియ్యం బస్తాలు వేస్తుండటంతో పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారికి సమాచారం ఇవ్వడంతో స్టేషన్‌కు వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ పరమేష్ బియ్యాన్ని పరిశీలించి రేషన్‌బియ్యంగా నిర్ధారించారు. ఆయన ఫిర్యాదుకు వాహనాన్ని సీజ్‌చేయడంతో పాటు బియ్యాన్ని తరలిస్తున్న ఎరుకలి వెంకటేష్‌పై కేసునమోదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

ఇసుక వాహనాలు పట్టివేత

వనపర్తి రూరల్: రెండు బొలేరో వాహనాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని కేసునమోదు చేశామని ఎస్ఐ యుగేంధర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ, పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ రెండు బొలేరో వాహనాల్లో ఇసుకను తరలిస్తుండగా శుక్రవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం శివారులోని ఏబీడీ కంపెనీ సమీపంలో పెట్రోలింగ్ పోలీసులు వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెండు వాహనాలను పట్టుకొని పెబ్బేరు పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదుచేసి వాహనాలను సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

బాకీ కార్డుల పంపిణీ

వనపర్తి రూరల్: పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం 4వ వార్డులో బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపిబాబు, విశ్వరూపం, సాయినాథ్, హరిశంకర్ నాయుడు, శేఖర్‌గౌడ్, బస్వరాజుగౌడ్, రమేష్‌గౌడ్, రాములు నరేష్, భారతి, గోవర్ధన్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

టీకాలు పంపిణీ

పాన్‌గల్: మండలంలోని రాయినిపల్లి, చింతకుంట గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారి డా.సురేష్ తెలిపారు. కార్యక్రమంలో జేవీఓ వెంకటరమ ణమ్మ, ఎల్ఎస్ఏ బాలీశ్వరమ్మ పాల్గొన్నారు.

డాక్టరేట్‌కు సన్మానం

వనపర్తిటౌన్: వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం దావూద్‌ఖాన్‌పల్లికి చెందిన కొంకల గట్టయ్య నాయుడు కంప్యూటర్ అండ్‌సైన్స్ ఇంజినీరింగ్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందడంతో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఘనంగా సన్మానించారు. నారాయణ మాట్లాడుతూ కొంకల గట్టయ్య నాయుడు బాల్యం నుంచి సంఘ్ సేవక్‌గా, ఏబీవీపీ సారథిగా తదితరవి వ్యవహరిస్తూ డాక్టరేట్ పొందడంతో వివిధ క్షేత్రాల బాధ్యులు అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, పెద్దమందడి మండల అధ్యక్షుడు ముప్పూరు చెన్నయ్య, వనపర్తి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆగపాగ్ చాణక్య పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

వీపనగండ్ల: ప్రభుత్వ పాఠశాలలో నిబంధనలను అనుసరించి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందివ్వాలని కాంప్లెక్స్ హెచ్ఎం భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్గర్‌చర్ల, కల్వరాల్ల గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో వ్యవసాయంపై అవగాహన



వనపర్తి రూరల్: యూత్‌ఫర్ యాక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలోని రైతువేదికలో అగ్రో ఎకాలజీ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ షేక్ మున్నా, కేవికే శాస్త్రవేత రాజేందర్‌రెడ్డి, డాక్టర్ భవాని, మండల పశువైద్య అధికారి విజయకుమార్ పాల్గొని రైతులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ కృష్ణయ్య, వెంకటేష్, రాంబాబు, సూర్యకళ పాల్గొన్నారు.

అసంపూర్తిగా భవన నిర్మాణం

- విద్యార్థులు ఎక్కువ.. గదులు తక్కువ
- ప్రారంభోత్సవానికి నోచుకోని పాఠశాల

అమరచింత: గత విద్యా సంవత్సరంలో మన ఊరు–మనబడి ద్వారా నాగల్‌కడ్మూర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో చేపట్టిన మరమ్మతులతో తరగతి గదులపై కప్పు పెచ్చులూడుతున్నది. దీంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయో అన్న భయంతో పాఠశాలకు హాజరవుతున్న పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు తరగతి గదులను విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా ఇక్కడ మాత్రం సరైన తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నాగల్‌కడ్మూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఒకే కాంపౌండ్ పరిధిలో కొనసాగుతున్నాయి. ప్రైమరీ తరగతి కోసం రెండుగదులు, ఉన్నత పాఠశాల కోసం 3గదులు ఉండటంతో విద్యార్థుల విద్యాబోధన అయోమయంగా కొనసాగుతున్నాయి. ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 వరకు 87 మంది, 6నుంచి 10వరకు 100మంది విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. సరైనా గదులు లేకపోవడంతో రెండు తరగతి గదులను ఒకేగదిలో ఏర్పాటు చేసి పాఠాలను బోధించే పరిస్థితులు దాపరించడంతో గత ఎస్ఎస్‌సీ ఫలితాల్లో పదో తరగతి విద్యార్థులు అనుకున్న స్థాయిలో ఉత్తీర్ణత సాధించలేక పోయారని ఉపాధ్యాయులు బాహటంగా చెప్పుకొస్తున్నారు. చాలిచాలని గదులతో చదువులు ముందుకు సాగడం లేదనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.



ఒకే కాంపౌండ్‌లో కొనసాగుతున్న ప్రైమరీ, ఉన్నత పాఠశాల

దాతల సహకారంతో పాఠశాలకు స్థలం :
గ్రామంలో ఉన్నత పాఠశాల నిర్మాణానికి అమ్మాపురం సంస్థాన దీశుడు శ్రీరాంభూపాల్ స్థలాన్ని ఉదారంగా ఇవ్వడంతో అప్పటి కలెక్టర్ శ్వేతా మహంతి రూ.10లక్షలతో మంజూరు చేయడంతో గదుల నిర్మాణ పనులు మొదలు పెట్టారు. గత బీఆర్ఎస్ హయాంలో అదనపు గదుల కోసం నిధులు ఇవ్వాలని పలుమార్లు ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కాలేకపోయాయి. గత మూడేళ్ల కిందట డైనింగ్‌హాలుకు రూ.18 లక్షలు మంజూరు చేయడంతో నిర్మాణ పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో బిల్లులు రాలేదని వాటికి తలుపులు, కిటికీలుసైతం ఏర్పాటు చేయలేకపోయాడు. పూర్తయిన రెండు తరగతి గదులకు సైతం పెయింటింగ్ పనులు చేయక పోవడంతో అవి కాస్తా మరుగునపడ్డాయి. వీటికితోడు గతేడాది ఈజీఎస్ ద్వారా కొత్తగా నిర్మించే ఉన్నత పాఠశాల ఆవరణలోనే మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్ కోసం రూ.7.5 లక్షలు మంజూరు కాగా పనులు చేస్తున్నా బిల్లులు రాకపోవడంతో మధ్యలోనే వాటిని నిలిపివేశారు. కొనేళ్లనుంచి పాఠశాల భవనాలు నేటికీ అసంపూర్తిగానే ఉండటంతో పాతభవనాల్లో ఇరుకైనా గదుల్లో చదువు కొనసాగిస్తున్నారు.

> **బిల్లులు ఇవ్వాలి**
> గ్రామంలో నిర్మిస్తున్న ఉన్నత పాఠశాల భవన సముదాయంలో ఇప్పటివరకు బిల్లులు చెల్లించే విషయం గతంలో విధులు నిర్వహించిన ఏఈ ధర్మరాజుకు తెలుసు. ప్రస్తుతం తనపరిధిలో డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, వంటగది పనులు జరిగాయి. వీటికి సంబంధించిన రూ.7.5లక్షలతో చెల్లించాల్సి ఉంది.
> – నరేష్, ఏఈ

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



కొత్తకోటలో డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



పాన్‌గల్‌లో సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కొత్తకోట రూరల్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులకు 108 అంబులెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో సీపీఆర్‌పై 108 సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈఎంటీ ఖాజామైనొద్దీన్ గుండెపోటు వచ్చిన సందర్భాల్లో తక్షణ సహాయం ఎలా అందించాలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నయూం, ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, హెచ్ఎం కురుమయ్య పాల్గొన్నారు.
పాన్‌గల్: మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం బాలికలకు అంబులెన్స్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ విష్ణు, విజయ్, పైలట్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.
కొత్తకోట: మండలంలోని స్థానిక ప్రభుత్వ కళాశాల, ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు సీపీఆర్‌పై 108 అంబులెన్స్ సిబ్బంది అవగాహన సదస్సును నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఎంటీ ఖాజామైనొద్దీన్, పైలట్ చంద్రశేఖర్, నయుం, కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, కురుమయ్య పాల్గొన్నారు.
వీపనగండ్ల: సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఆర్‌పై గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవాలని సాయికుమార్, రాము అన్నారు. కార్యక్రమంలో మైనొద్దీన్, శివ పాల్గొన్నారు.
ఆత్మకూర్: హృదయ సంబంధిత సమస్యలు తలెత్తినప్పుడు సీపీఆర్‌తో ఆపదలోఉన్న వ్యక్తి ప్రణాలు దక్కుతాయని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. డిగ్రీకళాశాలలో సీపీఆర్‌పై ఈఎమ్‌టీ రామలింగం, పైలట్ సంజీవ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

స్థాయినిమించి ప్రయాణికులు ఎక్కించరాదు



ఖిల్లాఘనపురం: మండలంలోని వివిధ గ్రామాల నుండి నిత్యం ప్రయాణికులను తరలించేవారు తమ ఆటోల్లో ప్రయాణికులను స్థాయికి మించి ఎక్కించరాదని ఎస్సై వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ప్రధానరోడ్డుపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 16 వాహనాలనకు చాలన్‌వేసినట్లు చెప్పారు.

పఠనాసక్తిని పెంపొందించాలి

ఖిల్లాఘనపురం: విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయా లని ఎంఈఓ జయశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని ఆముదంబండ తండా, గార్లబండ తండా, షాపురం పాఠశాలలను పరిశీలించారు.

ఘనంగా ఉర్సు

ఆత్మకూర్: ఆత్మకూర్ పట్టణంలో వెలసిన హ జ్రత్ ఖతాల్‌వళీ సాహెబ్, హజరత్ అలీ సా హేబ్ రహ్మతుల్లాఅలై ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. శుక్రవారం రాత్రి దర్గాలో వట్టెం షరీఫ్ పిఠాధిపతి ఖాజబాబా సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇక్బాల్‌బిన్ సయ్యద్, ఖమర్‌బిన్‌సయ్యద్ పాల్గొన్నారు.
పిన్నంచర్లలో ముగిసిన ఉర్సు..
పిన్నంచర్ల గ్రామంలో హజ్రత్ మహబూబ్‌సుబహాని రహ్మతుల్లాఅలై ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిసాయి. గ్రామంలోని చిన్న దర్గానుండి గంధోత్సవంను మేలతాలాలమధ్య పెద్ద దర్గాకు చేర్చారు.

న్యాయమూర్తిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



వనపర్తిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు

వీపనగండ్ల: సీజేఐపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసునమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, పలుసంఘాల నాయకులు శుక్రవారం తహసీల్దార్ వరలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. రాకేష్‌కిషోర్‌పై కేసునమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శ్రీను, సహదేవుడు, బండారి విష్ణు, రవివర్మ, స్వామి, మహేష్, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.
వనపర్తిటౌన్: సీజేఐ దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు టైగర్ జంగయ్య, గంధం గట్టయ్య మాదిగ, జిల్లా నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో కరుణాకర్ మాల మహానాడు, రఘు రామ్,కొమ్ము రాములు, మందరాములు, వీహెచ్‌పీఎస్ జిల్లానాయకులు కృష్ణయ్య, శ్రీనివాసులు, లక్ష్మయ్య, బాలన్నమాదిగ, అంజి, నాగాశేషు, ప్రమీల, శేఖర్, శివాజీ, లోకేష్ ,కురుమూర్తి పాల్గొన్నారు.
ఆత్మకూర్: సీజేఐ గవాయిపై దాడి అమానుషమని ఎంఆర్‌పీఎస్ నాయకులు అన్నారు.
శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన తెలిపిన తహసీల్దార్‌కు డిమాండ్లతోకూడిన వినతి పత్రాన్ని అందజేసారు. కార్యక్రమంలో నాయకులు మాసన్న, దండుశ్రీనివాసులు, కృష్ణ, సోంబాబు, కుర్మన్న, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఆత్మకూర్: రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ సబ్‌జూనియర్స్ వాలీబాల్ పోటీలకు ఆత్మకూర్‌కు చెందిన విద్యార్థినులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరక్టర్ సంతోషమురళి, కోచ్ ఖాదర్ తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్న కావ్య, సహస్ర, చంద్రికలు ఎంపికయ్యారని తెలిపారు.
బాలికల రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 17 వాలీబాల్ విభాగంలోఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటి ఈ నెల 20 వరకు మహబూబ్‌నగర్, రాజాపూర్‌లో జరి గే పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలరాజు, మార్కెట్ చైర్మన్ రహ్మతుల్లా విద్యార్థులను అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

పాన్‌గల్: మండలంలోని మల్లాయిపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీఓ గోవింద్‌రావు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించాలని, బిల్లులు త్వరగా ఇవ్వాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఆయా వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య నివారణపై సిబ్బందికి , అధికారులకు పలు సూచనలు తెలిపారు. వారిలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూర్: కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న అమృత్ 2.0 పనులను ఇదివరకే ఎంపీ డీకే అరుణ ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులతో కలిసి కమిషనర్ మళ్లీ పనులను ప్రారంభించమేమిటని బీజేపీ నాయకుల తప్పుబట్టారు. శుక్రవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రూ. 17.22 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో జనవరిలో ఎంపీ అరుణ పనులను లాంఛనంగా ప్రారంభించారని, కాంగ్రెస్ నాయకులు పనులను మళ్లీ ప్రారంభించడం అందుకు కమిషనర్ వంతపాడటం విడ్డూరంగా ఉందన్నారు. కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, మండల అధ్యక్షుడు అశోక్‌భూపాల్, ఆంజనేయులు, మనోహర్‌గౌడ్, ఆనంద్, సురేష్, భీంరెడ్డి తదితరులు ఉన్నారు.



అధికారికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

వెంచర్ల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి



లే అవుట్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ శశిధర్

ఆత్మకూర్: నూతనంగా చేపడుతున్న లే అవుట్లలో ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్‌లోని భార్గవినగర్‌లో సర్వే నంబర్ 371, 372లో 3.3 ఎకరాల్లో, బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లే అవుట్‌ను కమిషనర్ సందర్శించారు. నిబంధనలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో వెంచర్‌దారులు మహమూద్, నవీద్ ఉన్నారు.

బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతమవ్వాలి

వనపర్తి రూరల్: మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతమవ్వాలని డీడబ్ల్యూఓ సుధారాణి అన్నారు. శ్రీరంగాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్‌డీఎస్) మండల ప్రతేక అధికారి డీడబ్ల్యూఓ సుధారాణి ఆధ్వర్యంలో మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించినూ తన కమిటీని ఏర్పాటు చేశారు. ఎస్ఐ హిమబిందు మాట్లాడుతూ చాలా వరకు అమ్మాయిలు డ్రాప్‌అవుట్ అవుతుంటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవినారాయణ, ప్రిన్సిపాల్ మోజెస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వినోద, మొబిన్, ఏపీఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.
ఆత్మకూర్: బాలల హక్కులను పరిరక్షించాలని, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను ఇచ్చేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని సీడీపీఓ లక్ష్మమ్మ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మహిళాఅభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, బాలలపరిరక్షణ విభాగాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీఓ శ్రీపాద్, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, ఏపీఎం పారిజాతం, ఎంఈఓ బాలరాజు, మెనేజర్ గణేష్, ఏఎస్సై రోషయ్య పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

మాజీసర్పంచ్ అదృశ్యం..

ఆత్మకూర్: మాజీసర్పంచ్ కనిపించకుండ పోయిన సంఘటనలో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేందర్ తెలిపారు. మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్గొండ కృష్ణ ఈ నెల 15న మధ్యాహ్నం ఆత్మకూర్‌కు వెళ్లివస్తానని చెప్పి నేటివరకు తిరిగి రాకపోవడంతో బంధువులవద్ద ఆరాతీసిన ఆచూకి లభించలేదని వివరించారు. భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకి తెలిసినవారు తమకు 87126 70631, 87126 70630 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

గోపాల్‌పేట: మండలకేంద్రంలోని బంగారమ్మగడ్డ కాలనీలో దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. పోటీలో పాల్గొనేందుకు మొత్తం 40టీంలు వచ్చాయని నిర్వాహకులు పాత్లావత్ లాలు తెలిపారు. ప్రారంభోత్సవానికి సంజీవ, ఆంజనేయులు, కర్రోళ్ళ స్వప్నభాస్కర్, చంద్రశేఖర్, మన్యంనాయక్, శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

లారీని బస్సు ఢీకొని మహిళకు గాయాలు

వనపర్తి రూరల్: ముందు వెళ్తున్న లారీని బస్సు ఢీ కొనడంతో మహిళకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం తెల్లవారుజామున పెబ్బేరు మండలంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్ఐ యుగేంధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లాలోని వల్లూరు మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన లలిత ఈ నెల 15న రాత్రి 10.45లకు ట్రావెల్స్ బస్సులో కడప నుంచి హైదరాబాద్‌కు బయలు దేరింది. గురువారం తెల్లవారు జామున 1.45కు పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామ శివారులోని దాబా దగ్గర ముందు వెళ్తున్న లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేయబోయి లారీని ఢీకొనడంతో లలితకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి తమ్ముడు సాయినాథ్‌రెడ్డి శుక్రవారం పెబ్బేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు ట్రావెల్స్ బుస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

నేటి బీసీ బంద్‌కు అందరూ సహకరించాలి

కొత్తకోట: బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బీజేపీ రెండునాలుకల ధోరణి విడనాడాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సీడీసీ మాజీ చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి ఆరోపించారు. శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై బీజేపీ అవలంభిస్తున్న తీరును నిరసిస్తూ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నిక్సన్, వెంకటయ్య బి.నర్సింహ్మా, కురుమన్న, గొల్ల రాములు, పి.జనార్దన్, నాగరాజు ఉన్నారు.
కొత్తకోట: బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలని బంద్‌కు సంపూర్ణంగా మద్దతు ర్యాలీ నిర్వహించారు. బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాములుయాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీచుపల్లియాదవ్, వామన్‌గౌడ్, భరత్ భూషన్, మేస్త్రి శ్రీను, గంగాధర్, కృష్ణగౌడ్, బాలకొండయ్య, కిషన్‌నాయక్, రాజమౌళి, బాలరాజు, తిరుపతి పాల్గొన్నారు. బీసీ బంద్‌కు పార్టీ మద్దతునిస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.
కొత్తకోట రూరల్: నేడు నిర్వహించే బీసీ బంద్‌కు సబ్బండ వర్గాల ప్రజలు ముందుకు రావాలని జెడ్పీమాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, బీచుపల్లియాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భీమన్ననాయుడు, బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములుయాదవ్‌లు పిలుపునిచ్చారు. బంద్‌కు సహకరించాలంటూ శుక్రవారం పట్టణంలోని వ్యాపారులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గాడీల ప్రశాంత్, సత్యంయాదవ్, కె.శ్రీనివాస్‌జీ, బాలరాజుగౌడ్, బాలయ్యయాదవ్,ఉన్నారు.
వనపర్తి విద్యావిభాగం: రాష్ట్రంలో బీసీ కులాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్‌కు ప్రతిఒక్కరూ సహకరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్‌యాదవ్ కోరారు. శుక్రవారం మర్రికుంటలోని బీసీసంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



కొత్తకోటలో నిరసనలో పాల్గొన్న సీపీఎం నాయకులు



వీపనగండ్లలో రాస్తారోకో పాల్గొన్న నాయకులు

అమరచింత: శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్ భవన్ ముట్టడిలో పాల్గొనేందుకు వెళ్తున్న సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజస్వామికమని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి అన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, అజయ్, ఎస్ఈ శ్యాంసుందర్, రాఘవేంద్రలతో పాటు పలువురు పాల్గొన్నారు.
ఖిల్లాఘనపురం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే డిమాండ్‌తో శనివారం బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు పూర్తి మద్దతు ఇస్తుందని మండలబీజేపీ అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్ అన్నారు.
వనపర్తి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇది వరకు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన బంద్‌కు తాజాగా కాంగ్రెస్ మద్దతును ప్రకటించింది. బంద్ విజయవంతం చేయాలని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు.
అమరచింత: బీసీ రిజర్వేషన్‌ను వివిధ రాజకీయ పార్టీల నాయకులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నరసింహులుగౌడ్, జీఎస్ గోపి, అబ్రహం, రాజన్న, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
ఆత్మకూర్: బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతు నేడు చేపట్టనున్న బంద్‌కు సంపూర్ణంగా సహకరించి విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు. కార్యక్రమంలో ప్రసాద్, హన్మంతు, లక్ష్మీనారాయణశెట్టి, మోష, శ్రీహరి, బుచ్చన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.
వీపనగండ్ల: నేటి బంద్ మండల బీజేపీ బంద్ ఆధ్వర్యంలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, బాలస్వామి, వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్లగౌడ్, రామకృష్ణ, ఆంజనేయులు, శ్రీను, నవీన్, రాముడు పాల్గొన్నారు. అలాగే బంద్‌కు సహకరించాలని మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు మల్లయ్యయాదవ్ విజ్ఞప్తి చేశారు.
అమరచింత: రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జీఎస్.గోపి వెంకటేష్, అజయ్, రాఘవేంద్ర, రమేష్ పాల్గొన్నారు.